విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 08, డిసెంబర్ 2023

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య

విశాలాంధ్ర - నంద్యాల : ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు పూర్తయినా ఆశ వర్కర్ల సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానన్నాడని, ఇంతవరకు దాని ఊసే లేదని, కరోనా తర్వాత ప్రతి ఒక్క ఆశ వర్కర్‌కు రూ.16 వేల జీతం ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పలుడిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించినా అధికారులు రాకపోవడంతో పోలీసులకు,ఏఐటియుసి నాయకులకు, ఆశ వర్కర్ల మధ్య తోపులాట జరిగింది. దాదాపు గంటసేపు రోడ్డుపై బైఠాయించిన తర్వాత డిఆర్‌ఓ పుల్లయ్య వచ్చి ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రం తీసుకున్నారు. దీన్ని డిఎంహెచ్వోకు బదిలీ చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివబాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బాస్, నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, బనగానపల్లె మండల కార్యదర్శి కుల్లాయి స్వామి, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు వేదవతి, వెంకటేశ్వరమ్మ, చిట్టెమ్మ, రామాంజనమ్మ,సుధా రాణి, చంద్రకళ, హుస్సేన్ బి, మేరమ్మ, ఆదిలక్ష్మి, సుశీలమ్మతో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు అవకాశాలు మెండు

విశాలాంధ్ర-పాణ్యం : పరిశోధన,పారిశ్రామిక రంగాలలో ఫార్మసీ విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయని అన్నమయ్య జిల్లా కోల్డ్ చైన్ ఫార్మసీ అధికారి డాక్టర్ ఎం సిద్ధయ్య తెలిపారు. మండలంలోని శాంతిరం ఫార్మసీ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం ఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్న ప్రయోగ కేంద్రాలలో చేసే పరిశోధనల ద్వారా నూతన ఆవిష్కరణలు చేయవచ్చున్నారు. నూతన పరిశోధనల ద్వారా విద్యార్థులు పరిశోధన పారిశ్రామిక రంగాలలో మంచి అవకాశాలు పొంద వచ్చున్నారు. క్లినికల్ ఫార్మసిస్టులుగా ఫార్మాడి విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మిద్దె శాంతి రాముడు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ శెట్టి, శాంతిరం మెడికల్ కళాశాల, జనరల్ హాస్పిటల్ డీన్ డాక్టర్ కృష్ణారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉన్నతి-మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు జీవనోపాధి

విశాలాంధ్ర - నంద్యాల: మహిళల జీవనోపాధి మెరుగు పరిచేందుకు 'ఉన్నతి-మహిళా శక్తి" పథకం కింద మహిళా లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద ఆటోలను పంపిణీ చేసి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు ఆటో ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద తొలి విడతలో ఎస్సి, ఎస్టీ నిరుపేద మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరం వడ్డీ లేని రుణాల ద్వారా 9 మంది మహిళలకు ఆటోలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వెలుగోడు, అవుకు మండలాల మహిళల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు ఉన్నతి కార్యక్రమం కింద ఆటోలు పంపిణీ చేశామని, లబ్ధిదారుల సబ్సిడీ వాటా పోను మిగిలిన మొత్తానికి ప్రతినెల తేలిక వాయిదా పద్ధతుల ప్రకారం 48 నెలల పాటు చెల్లించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరి కొంతమంది ఔత్సాహిక మహిళా లబ్ధిదారులకు ఆటో యూనిట్ల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఏపిడీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర- నందికొట్కూరు: మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో మాండ్ర నివాసంలో నందికొట్కూరుకు చెందిన వైసీపీ యువకులు నంద్యాల పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు గని ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి పార్టీలో కొత్తగా చేరిన యువకులు మాబాషా, రఫీ,మాలి, ఖాజ, ఇలియాస్, శాలి, రెహమాన్,ఆరిఫ్, నజీర్‌అహమ్మద్, సిద్దిక్ తదితరులు చేరడం అభినందనీయమన్నారు.వారికి మాండ్ర పార్టీ కండువాలు కప్పిసాదరంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో ఐటీడీపీ నాయకులు ముర్తుజావలి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి పిఏ. మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఎంట్రీ ఓట్లను తొలగించండి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీ ఉంటే తొలగించాలని తహసీల్దార్ రవికుమార్ బిఎల్వోలకు సూచించారు. గురువారం మండలంలోని పెద్దయమ్మనూరులో ఓటర్ల జాబితాలో డబులు ఎంట్రీలు ఉన్నాయని గ్రామస్తులు ఫిర్యాదుతో గ్రామానికి చేరుకొని జాబితాను పరిశీలించారు. గ్రామస్తులు మరణించిన ఓటర్లకు ధ్రువపత్రాలు సమర్పించిన, గ్రామంలో నివాసం లేని వివరాలు వెల్లడించిన పంచనామా నిర్వహించి అటువంటి ఓటర్లపై విచారణ అనంతరం జాబితాలో వారి పేర్లను తొలగిస్తామని తహసీల్దార్ వెల్లడించారు. తొలగించిన ఓటర్లు సరైన ఆధారాలతో మళ్ళీ ఫారం-6 ద్వారా దరఖాస్తులు చేసుకుంటే ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈయన వెంట వీఆర్వో వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం వైద్యం పట్ల శ్రద్ధ

విశాలాంధ్ర - వెలుగోడు: ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఉచిత చికిత్సలు అందిస్తుందని డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తెలిపారు.మోత్కూర్ గ్రామ సచివాలయంలో గురువారం విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో టి.బి.కేసులు , బి.పి, షుగర్ పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.సుమారు 180 మందికి పరీక్షలు నిర్వహించారు. పి.ఎం.వై కింద కాన్పు అయిన మహిళకు రూ.5వేలు అందజేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ టీచర్లు కూరగాయలు, తినుబండారాలతో ప్రదర్శన నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య కార్డులుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్లు మధు సూధన్ రెడ్డి, శ్రీదేవి ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పిక్కిళ్లపల్లి తండాలో విగ్రహ ప్రతిష్ఠ



విశాలాంధ్ర-అవుకు: మండలంలోని పిక్కిళ్లపల్లి తండాలో గురువారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మారెమ్మ, సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా చల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డిలకు ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, జూ నూతల భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రబీ పంటలు నమోదు చేసుకోండి



విశాలాంధ్ర - శిరివెళ్ల : జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతులు రబీ సీజన్‌లో సాగుచేసిన వివరాలను ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు సూచించారు. మండల పరిధిలోని గోవింద పల్లిలో స్థానిక వ్యవసాయ అధికారి సుధాకర్ అధ్యక్షతన రబీ పంటలను పరిశీలించి సస్యరక్షణ పద్ధతులను సూచించారు. రబిలో సాగుచేసిన జోన్నా మొక్కజొన్న, మినుము తదితర పంటలలో కత్తెర పురుగు నివారణకు సూచనలు సలహాలు అందజేశారు. నాలుగో విడత ఫసల్ బీమా యోజన పథకం కింద పంట కోత ప్రయోగ కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో రైతులు,ఆశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగనన్న పాలనలోనే సాధ్యం

విశాలాంధ్ర - నంద్యాల: అభివృద్ధి, సంక్షేమం జగనన్న పాలనలోనే సాధ్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 36వ వార్డు పరిదిలో వార్డుకు పోదాం కార్యక్రమం కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం గురించి, అలాగే వార్డు పరిదిలో లబ్ధిదారులకు అందిన పథకాల వివరాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ దాల్ మిల్ అమీర్, వార్డు వైసిపి నాయకులు విజయశ్వరరెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, 36వ వార్డు కన్వీనర్ పూర్ణమ్మ, లోహిత్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీరాములు, సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-అవుకు: రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వర్షపాతం నమోదు విషయంలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవడం వలన కొండమీది గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మండలంలోని అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. స్వయంగా తనిఖీలు జరుపుతామని నిర్వాహణ విషయంలో తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో విద్యార్థి గారి శ్రీధర్ రావు మాట్లాడుతూ 5 నుండి 18 ఏళ్ల వయసు మధ్య ఉన్న విద్యార్థులు బడిబయట ఉండరాదని బడిలోనే ఉండాలని అన్నారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ రబీ సీజన్లో కాల్వకు నీళ్లు రాకపోవచ్చని కావున రైతులు ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ యమునా, డాక్టర్ అభినయ్, ఆర్ అండ్‌బి డిఈ సునీల్, ఎస్సార్ బీసీ డీఈ కొండయ్య, ఏఈలు కరిముల్లా, కృష్ణారెడ్డి, పకీరయ్య, వెంకటరమణ, ఐసీడిఎస్ సూపర్వైజర్ శివమ్మ, ఏపీఎం విజయ గోపాల్, ఏపీవో హనీఫా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీని మరచిన ప్రభుత్వం-ఏఐటీయూసీ

విశాలాంధ్ర- నందికొట్కూరు : ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారినీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీని మరిచారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి అన్నారు. గురువారం నందికొట్కూరులోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు ఆశా వర్కర్ల సమస్యలతో కూడినటువంటి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికై ఏపీ హెల్త్ ఆశ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించడం జరుగుతుందని ఆశా వర్కర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ.26వేలు జీతం ఇవ్వాలని,పని భారాన్ని తగ్గించి, ప్రభుత్వ సెలవులు,మెడికల్ ,వెటర్నరీ లీవులు ఇవ్వాలని 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, నెలకు పెన్షన్ 10, వేలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేసి ఇళ్లస్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా మరణించిన కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలన్నారు.పై సమస్యలు పరిష్కరించి జగన్మోహన్‌రెడ్డి మాట నిలబెట్టు కోవాలని వారు హితవు పలికారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆశావర్కర్లను చైతన్యపరిచి ఉద్యమానికి శ్రీకారం చూడతమని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు,దినేష్,వినోద్‌లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-బనగానపల్లె : రాష్ట్రాభివృద్ధి చెందాలంటే కేవలం తెలుగుదేశం పార్టీతో సాధ్యమని ఆపార్టీ అధికారంలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని జోలాపురంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమ నిర్వహించారు.సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వా గతం పలికారు. బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామంలోని ప్రజా వేదిక వద్ద ,ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్సర్ గురించి వివరించారు. రైతులకు మద్దతు ధర లేదని నాలుగున్నర ఏళ్ల కాలంలో అతివృష్టి అనావృష్టితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. నిబంధన పేరుతో సంక్షేమ పథకాలు కోత విధిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ప్రతి ఇంటికి వివరించారు. 2024 ఎన్నికల్లో నియోజకవర్గం, రాష్ట్రంలో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శంకేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భూషణ, భాస్కర్‌రెడ్డి,తిరుమలయ్య, కామేష్, పిఏ మురళీమోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర -వెలుగోడు: మండల పరిధిలోని మోత్కూరు, మాధవరం గ్రామ పంచాయ తీల్లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమంగురువారం నిర్వహించినట్లు ఏఓ పవన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలు, రైతు లకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర పథకాల వివరాలను తెలియజేశారు. రైతులకు డ్రోన్ సాయంతో వ్యవసాయం ఎలా చేయొచ్చు నన్నది.. డ్రోన్ టెక్నాలజీ లాంటి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంపై ఏవో అవగాహన కల్పించడమే కాకుండా క్షేత్రస్థాయిలో డ్రోన్‌తో ప్రదర్శన చేసి చూపించారు. సోయిల్ హెల్త్ కార్డు స్కీం, ప్రధానమంత్రి కిసాన్‌సమ్మన్‌నిధి యోజన పథకం లాంటి కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఏఓ హేమలత, ఎఈఓ సుధారాణి ఆర్బికే ఇన్చార్జ్ నాగలింగం, అర్పత్, రైతులు పాల్గొన్నారు.వెలుగోడు-2, గుంతకందాల రైతు భరోసా కేంద్రాన్ని ఏఓ పవన్ కుమార్ గురువారం తనిఖీ చేయడమైనది. ఈ తనిఖీల్లో భాగంగా ఎరువుల విలువలు, అమ్మకాలు, ఆర్బీకేలోని యూరియా నిల్వలు, రబీ పంట నమోదు వివరాలు పరిశీలించారు. అలాగే రబీలో సాగు చేసిన పంటలను వెంటనే ఈ-పంట నమోదు చేయాలని సిబ్బందిని హెచ్చరించారు.

తుడిచెర్లలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: మండల పరిధిలోని తుడిచెర్లలో రూ. 20.80 లక్షలతో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్, రూ.20 లక్షలతో సీసీరోడ్లను గురువారం ఎమ్మెల్యే తొగుర్ ఆర్థర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రంలో సువరిపాలన కొనసాగిస్తు న్నా రని ఆయన తెలిపారు. గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గ్రామాలలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు నవరత్నాల ప్రవేశపెట్టి ప్రతి పథకాన్ని అమలు చేస్తూ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను వాలంటీర్ ద్వారా ఇంటి వద్దకే అందజేస్తున్నారని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందజేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి ఎంపీపీ సువర్ణమ్మ తహసీల్దార్ పుల్లయ్య యాదవ్ ఎంపీడీవో నూర్జహాన్ వైద్యాధికారి డాక్టర్ మౌనికమెడికల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కాంతారావు పీఆర్ డీఈ ధనిబాబు ఏవో కృష్ణారెడ్డి నాయకులు పద్మనాభయ్యశెట్టి, కోట్ల మోక్షేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణశెట్టి ,శివానందరెడ్డి, దేవ సహాయం, అలగనూరు వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేస్తాం..!

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆళ్లగడ్డ అభివృద్ధి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అభివృద్ధి సలహా సంఘం చైర్మన్ , ఎమ్మెల్యే గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ గత సంవత్సరం 2.25 లక్షలు ప్రస్తుత సంవత్సరానికి 5 లక్షల నిధులు అంత కలిపి 7.25 లక్షల నిధులు నిలువ ఉందన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయవలసిన వాటికి ప్రపోజల్స్ పంపించామన్నారు. డోనర్స్ ద్వారా వచ్చిన నిధులతో పాటు ఎమ్మెల్యే గంగుల బ్రిజే%శీ%ద్రరెడ్డి సహాయ సహకారాలతో హాస్పిటల్ లో మంచి వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కంప్యూటర్లు తదితర సామాగ్రిని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ఒక అనస్థీషియా, పీడియాట్రిక్, గైనిక్ డాక్టర్ అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారందరికీ మంచి వైద్యం అందించాలనే తమ లక్ష్యం అన్నారు. 20 లక్షల ఎంపీ నిధులతో కాంపౌండ్ వాల్, అంతర్గత రహదారులు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు కూడా అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె నొప్పి వచ్చినప్పుడు అత్యవసర చికిత్సగా 40 వేల విలువ చేసే ఇంజక్షన్ మన ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. నాలుగు రోజుల క్రితం ఒక రోగికి గుండెపోటు రావడంతో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగిందని వెంటనే ఆయనకు ఇంజక్షన్ వేయడం ద్వారా ప్రమాదం నుండి కాపాడడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్లు సిబ్బందితో కలిసి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యులు దామోదర్ రెడ్డి, నాగేశ్వరమ్మ, రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, మున్సిపల్ ఏఈ సురేంద్ర, సీనియర్ డాక్టర్ తిరుపాల్, మున్సిపల్ వైసీపీ ఇంచార్జ్ కూలూరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసే వారికే అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర -బనగానపల్లె : మంచి చేసే వారికి అవకాశం ఇవ్వండని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో ఏడోరోజు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమ నిర్వహించారు. కాలనికి చేరుకోవడంతో జిల్లా ఆపార్టీ వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు ప్రకటించిన పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్సర్ గురించి ఇంటింటికి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో బీసీ జనార్దన్ రెడ్డిని, రాష్ట్రంలో పార్టీని గెలిపించాలని కోరారు.ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, రామ మద్దిలేటి రెడ్డి, రాయలసీమ సలం, పుల్లారెడ్డి, విజయ నాగేశ్వర్ రెడ్డి,చంద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ , లాయర్ నాగేంద్ర, అత్తర కలాం, వెలకమ అల్తాఫ్ , భాస్కర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, శేషు రెడ్డి, ఆర్సి నాగిరెడ్డి, తప్పేట ప్రసాద్, తిరుమలయ్య, సుధాకర్, పిఏ మురళీమోహన్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, పట్టణ ప్రజలు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె 11కు వాయిదా -ఏఐటీయూసీ

విశాలాంధ్ర -చాగలమర్రి : ప్రస్తుతం తుఫాను ప్రభావం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం (నేడు) జరగాల్సిన అంగన్వాడీల నిరవధిక సమ్మె వాయిదా పడినట్లు రాష్ట్ర కమిటీ తెలియజేయడం జరిగిందని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధసంస్థ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్ర కళ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ప్రజలు పంటలు నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్నారని, కొన్నిచోట్ల అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు, భోజనాలు వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు మాత శిశుసంక్షేమ శాఖ మంత్రులతో జరగాల్సిన చర్చలు వర్ష ప్రభావం కారణంగా ఈనెల 11కు వాయిదా వేసినట్లు తెలిపారు. వాయిదా వేసేముందు యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో అంగన్వాడీల అభిప్రాయాలు తీసుకొని వాయిదా వేయడం జరిగిందని ఆమె తెలిపారు. చర్చలు సానుకూలంగా లేకపోతే ఈనెల 12 నుండి నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర యూనియన్ నిర్ణయించినట్లు ఆమె తెలిపారు.

వార్డులో పర్యటించిన జనసేన యువనేత

విశాలాంధ్ర-శిరివెళ్ల:మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో జనసేన పార్టీ యువ నాయకుడు ఇరిగెల ప్రతాప్ రెడ్డి, మండల జనసేన కన్వీనర్ పశల నరేంద్రయాదవ్ అధ్యక్షతన గురువారం పర్యటించారు. బాబు-పవన్‌ల ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కరప త్రాలు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఇరు పార్టీలు ప్రవేశపెట్టిన మ్యానిపెస్టోను వార్డు ప్రజలకు వివరించారు. వార్డులో పర్యటించిన ఇరిగెల ప్రతాపరెడ్డి దృష్టికి కాలనీ ప్రజలు డ్రైనేజీ సమస్య, ప్రభుత్వ పక్కా గృహాల లబ్ధిపొందని తీరును అనారోగ్య సమస్యలు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇరిగెల ప్రతాప్ రెడ్డి సూచించారు. ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇరిగెల అభిమాని రామ సుబ్బయ్యను పరామర్శించి వైద్య సేవలకు సహకారం అందిస్తానని ప్రతాప రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెసరవాయి చాంద్‌భాష, ఆలమూరు గౌస్, పేసరవాయి గౌస్, విశ్వనాథ, గాజుల కుదూస్, అచారి తరుణ్,నాగరాజుశెట్టి, తేజ,మధు, జనసైనీకులు పాల్గొన్నారు.

మనసు అదుపులో ఉంటే అద్భుతాలే..!

విశాలాంధ్ర-పాణ్యం : మనసు అదుపులో ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చని కలకత్తాకు చెందిన ఇస్కాన్ సంస్థ ప్రతినిధి హరి ప్రభు పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్ అనే అంశంపై గురువారం ఆర్ జిఎం.శాంతి రామ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైండ్ కంట్రోల్‌లో ఉన్నప్పుడే చదువులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు.మానసిక ప్రశాంతత, ఆనందం, మితభాషత్వం, దురలవాట్లకు దూరము వంటి అలవాట్లతో పాటు ప్రతిరోజు యోగా అభ్యసించాలన్నారు. ఉన్నతమైన ఆశయాలు, ఉత్తమ ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఈ దశలోనే తమ జీవితాలకు సోపానాలు వేసుకొని ఉన్నత స్థాయికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఇలాంటి సదస్సులు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు డా.జయచంద్ర ప్రసాద్, డా.సుబ్రహ్మణ్యం కళాశాల డైరెక్టర్‌అశోక్‌కుమార్, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

విశాలాంధ్ర - వెలుగోడు: ప్రజలకు శుద్ధి చేసిన మంచి నీరు అందించి అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని మాధవరంలో ఎమ్మెల్యే శిల్పా సహకారంతో సీఎండిఎఫ్ పథకం కింద రూ.6లక్షల నిధులతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. ప్లాంట్‌ను గురువారం ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు.కార్యక్రమంలో నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి , మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రమేష్‌గుప్తా, సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, ఏపీపీ భాస్కరరావు, ఎంపీటీసి ఈశ్వరమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-చాగలమర్రి: తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు తెలిపారు. గురు వారం బూతు 222 పరధిలోని చెంచు కాలనీలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, శరత్, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - నంద్యాల: చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు నియోజకవర్గ ఇంచార్జి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నగర్ 38వ వార్డు నందు వార్డు ఇంచార్జ్ తాటి కొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో 28వ బూత్ ఇంచార్జి తలారి వెంకటసుబ్బయ్యల నేతృత్వంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేష్‌బాబు, వాసుతారక్, విజయ్, కృష్ణమూర్తి, సురేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బాబు ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

రైతు వనభోజన మహోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 9 న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్. మండగిరి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో జరిగే రైతు వనభోజన మహోత్సవమును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద ఈరన్న, ఉమాపతి, గౌరవ అధ్యక్షులు ఎం. కారన్న లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాస వనభోజన మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సోదరుల ఆత్మీయ కలయికతో వనభోజనం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు వనభోజనం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య లు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించుటకు, వ్యవసాయంలో మెలుకువలు రైతాంగానికి అవసరమైన వంట పండించడానికి కావలసిన సాగునీరు, మేలురకం విత్తనాలు, పరపతి సౌకర్యం, పండిన వంటకు గిట్టుబాటు ధర, కరువులతో నష్టపోయినప్పుడు రైతాంగానికి ఆదుకోవడానికి చేపట్టాల్సిన కరువు తక్షణ కర్తవ్యం, తదితర అంశాలపై అవగాహన కల్పించి, వ్యవసాయం దండగ కాదు పండుగ లా ఉండాలని వ్యవసాయ రంగ నిపుణుల సూచనలు, సలహాలు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని, రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హాస్టల్ భోజనంలో మెనూ పాటించాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: రాయలసీమ యూనివర్సిటీ హాస్టల్ భోజనంలో మెనూ పాటిం చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న జిల్లా కోశాధికారి జి.మునిస్వామిలు వర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కోరారు.వర్సిటీలో మహిళ, బాలుర హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, మెనూ ప్రకారంగా భోజనాలు అందించాలని కోరుతూ గురువారం ఏఐఎస్ఎఫ్ రాయలసీమ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్ ఫజుల్ రెహమాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. హాస్టల్లో రోజు ఉదయం ఒకటే రకమైన భోజనానికి సంబంధించినవే వడ్డిస్తున్నారని తెలిపారు. హాస్టల్లో మధ్యాహ్న పూట విద్యార్థులు 5 నిమిషాలు ఆలస్యమైన భోజనం అయిపోయిందని చెబుతున్నారని,దీంతో చాలామంది విద్యార్థులు అర్ధాకలితోటే క్లాసులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తిన్న తినకపోయినా నెలలో మెస్ బిల్లులు విద్యార్థుల నుంచి కట్టించుకుంటారే కానీ వారికి పౌష్టికాహారం అందించడంలో యూనివర్సిటీ అధికారులు విఫలమయ్యారని తెలిపారు. హాస్టల్లో బాత్రూమ్స్, క్లీనింగ్ సక్రమంగా చేయడం లేదని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు న్యాయం చేసి యూనివర్సిటీలో ఉన్నటువంటి హాస్టల్లో విద్యార్థులందరికీ మెస్ ఛార్జీలు మెనూ ప్రకారం మాత్రమే కట్టించుకొని పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ధనలక్ష్మి ,సహాయ కార్యదర్శి పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా వార్షిక కౌన్సిల్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కర్నూలు: ఈనెల 9న ఎస్ టీ యూ జిల్లా వార్షిక సమావేశంను జయప్రదం చెయ్యాలని ఎస్ టీ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్, గోఖరీ లు ఒక ప్రకటనలో కోరారు. స్థలామ్ ఖాన్ ఎస్టియు భవనం నందు ఉదయం 10 గంటలకు రాష్ట్రోపాధ్యాయ సంఘం 77వ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జరుగుతుందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. గోకారి టి. కె.జనార్దన్ లు ప్రకటనలో తెలిపారు .ఈ కౌన్సిల్ సమావేశానికి మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎల్ సాయి శ్రీనివాస్, హెచ్ తిమ్మన్న ,ఆర్థిక కార్యదర్శి ఎం వి ఎస్ ఎన్ ప్రసాద్ ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుదరని తెలిపారు. ఈ సమావేశంలో సంఘ నిర్మాణం,విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలు, పిఆర్సి, డి ఎ బకాయిలు ,జడ్పీ పిఎఫ్ రుణాలు, సరెండర్ లీవులు, రిటైర్మెంట్ బెనిఫిట్ ,12 వ పిఆర్సి, మధ్యంతర భృతి తదితర సమస్యలపై చర్చ జరుగుతుందని అన్నారు. తదనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు.ఎన్నికల అధికారి, పరిశీలకులు గా అనంత పురం జిల్లా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.చంద్ర శేఖర్,సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి.రామ్ మోహన్ లు పాల్గొంటారన్నారు. కావున జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల/ నగరపాలక/ పురపాలక అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శులు కౌన్సిలర్లు ,సీనియర్ నాయకులు వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు ,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయవలెనని కోరారు.

రైతు సంఘం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర -ఆస్పరి : ఈనెల 18,19వ తేదీలలో ఎమ్మిగనూరులో జరుగు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లా 10వ మహాసభను విజయ వంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏపీ రైతు సంఘం మండల కార్య దర్శి రంగన్నలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలు కరపత్రాలు విడు దల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎమ్మిగనూరు లో జరిగే జిల్లా మహా సభల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నా మని వారు తెలిపారు. రైతుల పట్ల పాలకులు చిన్న చూపుతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకినెట్టి వేశారన్నారు. జిల్లాలో పంట పెట్టు బడుల కోసం రైతులు చేసిన అప్పులను కరువు సహాయక చర్యల కింద మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. హడావుడిగా కరువు మండలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే సహాయ చర్యలు మాత్రం చేపట్టలేదని విమర్శించారు. వేరుశనగ, కంది తదితర పంటలకు ఎకరానికి రూ.50వేలు, మిరప పంటకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహార మివ్వాలని, ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పనిదినాలు కల్పిస్తూ రోజుకు రూ. 600 చొప్పు కూలీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణ మూర్తి, రైతు సంఘం నాయకులు ఆంజనేయ, నారాయణ, శ్రీరాములు, రామాంజిని, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుంగిన ఎస్.ఎస్.ట్యాంక్ గట్టు మరమ్మతులు

విశాలాంధ్ర- హెరాళగుంద: మండల కేంద్ర ప్రజలతో పాటు మరో తొమ్మిది గ్రామాల ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడానికి ఆరు కోట్ల రూపాయలతో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గటు ఒక్కసారిగ కుంగిపోయింది ఆల్ డబ్ల్యూ ఎస్ డి ఈ మల్లి కార్జునయ్య ,ఆయా మండలాల ఆఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లు రామ్ నీలా, మనోహర్, లక్ష్మణ్, మురళి గురువారం కుంగిపోయిన గట్టు ను పరిశీలించారు .ఈ సందర్భంగా డీఈ మల్లికార్జునయ్య మాట్లా డుతూ ట్యాంకు ఎత్తుగ నిర్మించడంతోపాటు ట్యాంకులో నీటి నిల్వ భారీ స్థాయిలో ఉండటం వల్ల ఒత్తిడికి తట్టుకోలేక ఎస్ ఎస్ ట్యాంక్ గట్టు కుంగిందన్నారు .ఆదోని ల్యాబ్ ద్వారా మిషన్‌లు పిలి పించుకొని గట్టు మరమ్మత్తు ప్రారంభిస్తామన్నారు. ఎస్ఎస్ ట్యాంకు లోపల భాగంలో రాళ్ల పిచ్చింగ్ చేసి ఉంటే బాగుండేదని కడప స్లాబ్ వేయడం వల్ల నీటి ఉధృతికి జారిపోయాయని వాటి మరమ్మత్తు కోసం ప్రతిపాదన పంపించామన్నారు .జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గట్టును పటిష్టంగా నాణ్యతగ నిర్మిస్తామన్నారు.ట్యాంక్ గట్టు నిర్మాణానికి వేసిన మట్టినే ఉపయోగిస్తామని అందుకోసం జేసీబీ, హిటాచి యంత్రాలను పిలిపించుకొని పనులు ప్రారంభిస్తామన్నారు. ట్రాక్టర్లు ,టిప్పర్ల సహాయంతో మట్టిని వేసి రోలర్ ద్వారా తిప్పి గట్టును బలహీన పడకుండా గట్టిగ నిర్మిస్తామన్నారు .ట్యాంక్ లోని నీటిని బయటికి ఎల్.ఎల్.సి కాలువలోకి పంపింగ్ చేయడం వల్ల అడుగు మేర నీటి సాంద్రత తగ్గిందని అందువల్ల గట్టుకు ఏమి జరగదని పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర -కర్నూలు జిల్లా పరిషత్: మహిళలను అన్ని రంగాల్లో రాణించాలనీ కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు.గురువారం గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్నతి-ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఒక్కొక్క ఆటో రిక్షాకు రూ. 2,70,934 ల చొప్పున వడ్డీ లేని ఋణంతో, ప్రభుత్వమే వడ్డీభారం భరించి నాలుగు ఆటో రిక్షాలను కొనుగోలు చేయించి, గురువారం స్టాంటన్‌పురంలోని వైసీపీ కోడుమూరు నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ జగన్న ప్రభుత్వం మహిళకి అధిక ప్రాధాన్యత కల్పించి, పురుషులతో సమానంగా మహిళలకి జీవన ప్రమాణాలు కల్పించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగనన్నకి, ఎమ్మెల్యే సుధాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

చేతి పంపుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో చెడిపోయిన చేతి పంపుకు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం మెకానిక్ పోలయ్య మరమ్మతులు చేశారు. గత కొన్ని రోజుల నుంచి బోరు చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మెకానిక్ కాలనీవాసుల వారి సహాయంతో చెడిపోయిన బోరు బయటకు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. చేతి పంపు నుంచి నీళ్లు రావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రైమ్ 2.0తో ఇబ్బందులే..

విశాలాంధ్ర -కల్లూరు : ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 సందర్భంగా దస్తావేజు లేఖరులు, వేండర్స్ కు జరిగే ఇబ్బందుల గురించి కర్నూలు జిల్లా దస్తా వేజు లేఖరుల సంఘం వారిఆహ్వానం మేరకు పెన్‌డౌన్ సమ్మెలో పాల్గొని ఈ దస్తావేజు లేఖరుల డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరిం చాలని జిల్లా రిజిస్ట్రార్ నాగలింగేశ్వర్ రావుకు వినతి పత్రం గురువారం అందజేశారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో డాక్యుమెంట్ రైటర్లకు కూడా ఇబ్బంది చేయ దం సరైనది కాదని ఆమె ఆవేదన వ్యక్తం తెలియజేశారు.కార్యక్రమంలో టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ బీటీనాయుడు, కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఆకెపోగు ప్రభాకర్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు జిల్లా ప్రెసిడెంట్ మొహమ్మద్ రఫీ, రెహ్మాన్, మహమ్మద్ అలీ, రామకృష్ణ, హనుమంతరావు, మున్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్- కేసు నమోదు

విశాలాంధ్ర-సి.బెళగల్: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని గురువారం కేసు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు సి.బెళగల్ ఎస్సై మన్మధ విజయ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వలుకు దొడ్డి గ్రామానికి చెందిన బోయ తిమ్మప్పకు చెందిన ట్రాక్టర్, నందవరం మండలం సోమలగూడూరు గ్రామానికి చెందిన బోయ హరికృష్ణ, బోయసోమన్నలకు చెందిన రెండు ట్రాక్టర్లు దొంగతనంగా ఇసుకను రవాణా చేయటం చట్టరీత్యానేరం. దాడిచేసి పట్టుకొని మూడు ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మన్మధ విజయ్ తెలిపారు.

దాడి కేసులో ఇద్దరికి ఏడాది జైలు.. జరిమాన



విశాలాంధ్ర -కర్నూలు లీగల్ : కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉల్టాల గ్రామంలో ఒక వృద్ధురాలిపై దాడి చేసి గాయ పరిచిన కేసులో ఇద్దరు నిందితులకు ఏడాది జైలు ఐదువేల రూపాయల చొప్పున జరిమినవీస్తూ కర్నూలు జిల్లా ఫోక్స్ కోర్టు గురువారం తీర్పు చెప్పింది 2020 సంవత్సరం జనవరి 9న సాయంత్రం ఒక మైనర్ బాలిక పాఠశాల నుండి ఇంటికి వస్తున్నగా అదే గ్రామానికి చెందిన కె.మధు, బోయ గణేష్ అనే యువ కులు బాలిక చేయి పట్టుకుని పక్కకు లాకెలే ప్రయత్నం చేయగా బాలిక తప్పించుకొని ఇంటికి పారిపోయి తన నానమ్మకు విషయం చెప్పింది. కొద్దిసేపటి తర్వాత వృద్ధురాలు మొదటి నిందితున్ని ఇంటికెళ్లి జరిగిన సంఘటనపై ప్రశ్నించగా ఆమె ఇద్దరు దాడి చేసి స్వల్ప గాయం చేయగా జరిగిన ఘటనపై కర్నూల్ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో చార్జిసీటు దాఖలు చేశారు. నేరంరుజువు కావడంతో ఇరువురికి జైలు జరిగిన పిలుస్తూ న్యాయమూర్తి భూపాల్ రెడ్డి తీర్పు చెప్పారు వెంకటేశ్వర్ రెడ్డి వాదించారు.

వాహనాల తనిఖీ చేసిన ట్రైనీ డీఎస్పీ

విశాలాంధ్ర - కల్లూరు: వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ట్రైనీ డీఎస్పీ భావన సూచించారు. ఈ మేరకు శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామం బస్తిపాడుకెళ్లే సర్కిల్లో జాతీయ రహదారి -44పై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించి పంపారు. వాహనాల్లో అనుమానంగా ఉన్న వస్తువులపై ప్రత్యేకంగా ఆరాధిని వాటిపై తెలుసుకున్నారు. అక్రమ ఇసుక ,మైనింగ్, లిక్కర్, సారా ఇల్లీగల్ వ్యాపారాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆమె చరించారు. వాహనాలను మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేస్తామని అలాగే నిర్దేశించిన రహదారుల గుండానే వాహనాలు ప్రయాణాలు చేపట్టాలని వాహన డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ ఎస్సై నల్లప్ప, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మండల ఎస్టీయూ అధ్యక్షునిగా వెంకటేష్

విశాలాంధ్ర - హెరాళగుంద: ఎస్టీయూ మండల నూతన అధ్యక్షునిగా వెంకటేష్‌ను ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు పాండురంగ, ఎన్నికల అధికారి దొడ్డ బసప్ప గురువారం తెలిపారు. కన్నడ మెయిన్ పాఠశాల లో ఉపాధ్యాయుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎస్టీయూ అధ్యక్షుడిగా వై.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కె శరణప్ప,ఆర్థిక కార్యదర్శిగా ఎన్ ఈరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎస్టీయూ సీనియర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నూతన సంఘ అధ్యక్షుడు వై వెంకటేశ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరంగా పోరాడుతామని సీనియర్ నాయకుల సహాయ సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల ఏసమస్యవచ్చినా ముందుండి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేష్,మూస, రామకృష్ణ, హనుమం తప్ప, అంజు నాయక్, హుస్సేన్ వలి, మదన్ గోపాల్, మంజుల, చిన్న లాల్ స్వామి, బీటీ కలందర్, యు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాల చేతిలో మోసపోకుడి జాగ్రత్త...!

విశాలాంధ్ర- క్రిష్ణగిరి: సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని కంబాలపాడు ,పెనుమాడ, గూడెంపాడు, బాపనదొడ్డి గ్రామాలను క్రిష్ణగిరి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని వివాహాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ మోసాలు అధికమయ్యాయి ఫోన్‌పే, గూగుల్‌పే వాడేవారు మోసపోకుడని ఆయన తెలిపారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని మీ సెల్లుకు ఓటిపి వస్తుంది చెప్పండని మోసం చేస్తున్నారు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి వాహనదారులు వీలైనంత నెమ్మదిగా వాహనాలు నడిపినట్లయితే రోడ్డు ప్రమాదాలు జరగవున్నారు. గ్రామాల్లో గొడవలు చేసుకొని కేసులు పెట్టుకుని జీవితాలను రోడ్డుపాలు చేసుకోకుండా అందరూ సమాధానంతో జీవించాలని ఆయన తెలిపారు. గొడవలు చేసుకొని కేసులు ఉన్నట్లయితే లోక్‌ఆదాలతలో పరిష్కారం చేసుకోవాలని వారికి సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపైనమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అనంతరం రానున్న ఎన్నికల దృశ్య ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృష్ణగిరి పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఫైబర్ నెట్‌కు స్థల పరిశీలన

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏపీ ఫైబర్ నెట్ వారికి అవసరమైన భూమి కేటాయింపు కోసం అవసరమైన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించడం జరిగిందన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణంలో భారత్ నెట్ ఫేజ్-2 ప్రాజెక్ట్ ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ కోసం భూమి కేటాయింపు షెల్టర్ స్థలం కోసం స్థలాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత్‌నెట్ ఫేజ్-2 ప్రాజెక్ట్ పరికరాలను భద్రపరచుకోవడం కోసం సెంటు స్థలాన్ని కేటాయించాల్సి ఉందని, అయితే భవిష్యత్తులో వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న సర్వే నెం.896/బి, విస్తీర్ణంలో 1.50 సెంట్ల గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా వారు కూడా సదరు స్థలాన్ని పరిశీలించుకొని వారి కార్యకలాపాలకు అనువైన రీతిలో కార్యాలయాన్ని నిర్మించుకొని సదరు సామగ్రిని భద్రపరచుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

స్పందనతోనే గ్రామ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే స్పందన కార్యక్రమాన్ని ఉంచడం జరుగుతుందని చిప్పగిరి మండల అభివృద్ధి అధికారి కొండయ్య అన్నారు. గ్రామాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని నగరడోనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి కొండయ్య మాట్లాడుతూ గ్రామాల ప్రజలు స్పందన కార్యక్రమంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యతపై ఉంటుందన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించిన వారమవుతామన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ యు ఆర్ డి ఓ బాలన్న , వెలుగు ఏటీఎం నాగార్జున, ఉపాధి హామీ ఏపీవో మాధవ శంకర్, మండల విద్యాధికారి బాల నాయుడు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తాం..!

విశాలాంధ్ర -క్రిష్ణగిరి: మండలంలో రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న అన్ని గ్రామాలకు పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తామని పత్తికొండ ఆర్ డి ఓ రామలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని కటారకొండ, కోయిలకొండ, ఆలంకొండ ,చిట్యాల, కంబాలపాడు, క్రిష్ణగిరి, ఎరుకలచెరువు ఆగవేలి పోతుగల్లు తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను క్రిష్ణగిరి తాసిల్దార్ పి. రాజేశ్వరి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియ ఈనెల 9 తేదీ వరకు కొనసాగుతుంది యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలి అలాగే తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, నీటి సౌకర్యం, ర్యాంపు, ఉండాలని ఆమె అన్నారు. మండలంలో రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ప్రతి గ్రామానికి బూత్ సౌకర్యం కల్పించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయన్నారు. ఓటు వేసేందుకు ఓటర్లు వేరే గ్రామాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా సొంత గ్రామంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం అన్ని గ్రామాల్లో బూతులను ఏర్పాటు చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ సుబ్బయ్య, వీఆర్వో వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రతాప్, ఇంచార్జి హౌసింగ్ ఏఈ చంద్రరేఖ తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ పథకంతో నీటి సమస్యకు పరిష్కరించండి

స్థాయి సంఘం సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని,జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : జలజీవన్ పథకం ద్వారా త్వరితగతిన టెండర్లు పిలిచి గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా పనులు ప్రారంభించాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను సూచించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనం నందు కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కర్నూల్ నుంచి గారేపురం హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో జాతకం జరుగుతుందని అధికారులను ఆరా తీశారు. అధికారులు స్పందించి రైతుల నుంచి భూ సేకరణ పనులు పూర్తయిన మేరకు పనులు జరిగాయని చెప్పారు. రైతులకు తగిన నష్టపరిహారం ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలగనూరు రిజర్వాయర్ లో నీళ్లు నింపి సాగు తాగునీటికి ఉపయోగపడే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. రైతులు పంటలకు ఏ మందులు వాడాలో వ్యవసాయ అధికారులు వారికి అవగాహన కల్పించాలని జడ్పీ చైర్మన్ ఎర్రబాతుల పాపిరెడ్డి తెలిపారు.ఏడు, ఒకటి స్థాయి సంఘ సమావేశానికి జడ్పీ చైర్ పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒడిసి పట్టాలని చెప్పిన ఆయన ఆశయానికి అనుగుణంగా వర్షాభావ పరిస్థితుల వల్ల శ్రీశైలం డ్యామ్ లో నీటిమట్టం తక్కువగా ఉన్నందున పరిమితమైన నీటిని రిజర్వాయర్ల ద్వారా నింపుకొని సాగు తాగునీటికి ఉపయోగించే విధంగా కృషి చేస్తున్నారని ఇరిగేషన్ అధికారులను ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ సమావేశంలో రెండవ గ్రామీణ అభివృద్ధి స్థాయి సంఘం నివేదికలను సంబంధిత అధికారులు ప్రవేశపెట్టారు. పరిశ్రమల శాఖ పరిధిలో ఎం ఎస్ ఎం ఈ క్రింద సర్వే చేస్తున్నట్లు, విశ్వక్ కర్మ యోజన పథకం ద్వారా 18 సంవత్సరాల నిండిన వారికి రుణ సదుపాయాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. డిపిఓ నివేదిక ద్వారా గ్రామంలోని గ్రామం కంఠం కింద ఉన్న ఖాళీ స్థలాలను సర్వే చేసి ఎవరైతే అనుభవంలో ఉన్నారో అట్టివారికి అనుభవ పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్తపల్లి మండలంలో రెండు గ్రామాలలో (ముసలిమడుగు, ఎర్రమటం) రేషన్ బియ్యం అందడం లేదని జడ్పిటిసి ఆవేదన వ్యక్తం చేశారు. వెల్దుర్తిలో 256 జగనన్న హౌస్ లేఔట్ లో ఉన్న లబ్ధిదారులు ముందుకు రావడం లేదని వెల్దుర్తి జడ్పిటిసి సుంకన్న సమస్యను ప్రజా ప్రతినిధిగా లబ్ధిదారులకు అధికారులు ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబాతుల పాపిరెడ్డి సూచించారు. సొంత స్థలాలు ఉన్నవాటికి హౌసింగ్ మంజూరు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని కొత్తపల్లి జెడ్పిటిసి ఎస్ సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ప్రజా పరిషత్ మూడవ స్థాయి సంఘం వ్యవసాయ అభివృద్ధి జడ్పీ వైస్ చైర్ పర్సన్ అధ్యక్షత వహించి నిర్వహించారు.నాల్గవ,ఆరవ సాంఘిక సంక్షేమం మరియు విద్యా, వైద్యం స్థాయి సంఘం సమావేశం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షత వహించి కొనసాగించారు.విద్యాశాఖ సంబంధించి అధికారులు తమ నివేదికను ప్రస్తావించారు.ఈ నివేదిక పైన జడ్పీ చైర్ పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి స్పందించి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు యూనిఫామ్ , పాఠశాల మెయింటెనెన్స్ తప్పనిసరిగా ఉండాలని చూచే బాధ్యత ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆయన కోరారు. బ్రాహ్మణ కొట్కూర్ జెడ్పి హైస్కూల్ మరియు ఎలిమెంటరీ హైస్కూల్ నందు టీచర్ల కొరత ఉందని నందికొట్కు జడ్పిటిసి సభ్యులు విద్యను వ్యాపారంగా కాకుండా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.ఓర్వకల్ జడ్పిటిసి సభ్యులు ఈ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సమావేశంలో మేము సమస్యలు ప్రస్తావించడం అధికారులు చేస్తాం, చూస్తామనడం పరిపాటిగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర -సి.బెళగల్ : అసాంఘిక కార్యకలాపాలకి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కర్నూల్ డిఎస్పి విజయ శేఖర్ అన్నారు. గురువారం సి.బెళగల్ పోలీస్ స్టేషన్ ని సంవత్సరిక తనిఖీలో భాగంగా డిఎస్పి విజయ శేఖర్ సందర్శించి సిబెళగల్ పోలీస్ స్టేషన్లోని రికార్డులను తనిఖీ చేసి ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు . అనంతరం పోలీసుల ప్రవర్తన తీరుపై ఆరా తీసి ఎస్పీకి నివేదికలు పంపిస్తామని ఆయన అన్నారు. ఎవరైనా బాధితులు పోలీస్ స్టేషన్కు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వారిని పలకరించి విషయం తెలుసుకొని వారికి న్యాయం చేయాలని ఆయన పోలీసులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలీసులు సందర్శిస్తూ గ్రామాల్లోని విషయాలను తెలుసుకుంటూ ఉండాలని అలాగే ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చెయ్యాలని డిఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి విజయ శేఖర్ తోపాటు కోడుమూరు సిఐ మన్సూరుద్దీన్, సి బెళగల్ ఎస్సై మన్మధ విజయ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

13న డిప్లొమా ఇన్ ఫార్మసి కోర్సులో స్పాట్ అడ్మిషన్స్

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: నగర శివారులోని బి.తాండ్రపాడు యస్.జి.పి.ఆర్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 13న డిప్లొమా ఇన్ ఫార్మసి కోర్సులో స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ యం.వి.యస్. యస్. యస్.ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుమారు 30 సీట్లకు గాను డబ్ల్యు.యస్ కోటాలో 06 పోగా ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ పాసైన వారు డి ఫార్మసి స్పాట్ అడ్మిషన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో 12న సాయంత్రం లోపు విద్యా ర్హతలతో కూడిన బయో డెటాను సమర్పించాలన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ మార్క్స్ మెమొ, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్, 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, మూడు పాస్పోర్ట్ సైజు ఫొటోలతో పాటు అన్ని సర్టిఫికేట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, ఒరిజినల్ తో పాటుగా వెంట తెచ్చుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ సూచించారు. రుసుము సుమారు రూ.7000 (ప్రాసెసింగ్ ఫీజు మరియు కళాశాల ఫీజు) చెల్లించి అడ్మిషన్ పొందవచ్చని కోరారు.

11న బ్రాహ్మణ సంఘాల కార్తీక వనభోజనం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్ర మండలి, ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 11 సోమవారం కార్తిక వనభోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు గురువారం దేవి ఫంక్షన్ ప్యాలెస్ నందు కార్తీక మాసం సమారాధన కరపత్రాలను బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు విడుదల చేశారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 08, డిసెంబర్ 2023

సెర్ప్-ఉన్నతి మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సెర్ప్-ఉన్నతి మహిళలు ఎస్సీ/ఎస్టీ శక్తి ఆటో రిక్షా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఎస్సీ మహిళలకు సెర్ప్ ఉన్నతి మహిళా శక్తి ఆటో రిక్షా పంపిణీ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన మహిళలు తమకు ఆసక్తి ఉన్న వృత్తులలో రాణించిందేకు ఉన్నతి పథకం చక్కగా ఉపయోగపడుతుందని మహిళలు డ్రైవింగ్ లో ఎలాంటి భయం అంధోళన లేకుండా పురుషులతో సమానంగా రాణించాలని, మగవారికి సైతం కష్టంగా అనిపించే ఆటో డ్రైవర్ వృత్తిని ఎంచుకొని ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎస్సీ/ఎస్టీ మహిళల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఈ పథకం కింద వడ్డీ లేని ఋణాలు ఇస్తున్నామని, ఋణాలను తీసుకున్న వారు వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకం కింద ఉన్నతి మహిళ శక్తి ఆటో రిక్షా పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సరికొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వైఎస్సార్ క్రాంతి పథకం మరియు డి.ఆర్.డి.ఏ, కర్నూలు వారి అధ్వర్యంలో పేద ఎస్సీ మహిళలకు ఉన్నతి పథకం ద్వార ఆసక్తి కలిగి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మహిళలకు మొదటి విడత కింద 11 మందికి బజాజ్ ఆటోలు (9 యూనిట్లు) మరియు అప్పి ఆటోలు (2 యూనిట్లకు) పూర్తి ధరలో 90 శాతం మొత్తాన్ని ఋణంగా మంజూరు చేశారు. 10 శాతం వాటా ధనం మహిళలు చెల్లించడం జరిగిందన్నారు. ఋణాల మొత్తం 29,40,555/- మంజూరు చేసి ఆటోలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు తీసుకున్న ఋణాలు సక్రమంగా 48 కంతులలో చెల్లించాలని

మహిళలకు సూచించారు.తదనంతరం చెక్కు కార్యక్రమం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి.ఆర్.డీ.ఏ-వైకెపి యస్.సలీం బాషా, ఎపిడి శ్రీధర్ రావు, డిపియం నర్సమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సీత బాయి, జిల్లా సమాఖ్య కోశాధికారి మాధవి, జిల్లా ఉన్నతి కోఆర్డినేటర్ కాశీశ్వరుడు సంబంధిత ఏరియా కోఆర్డినేటర్లు, ఎపియం లు, ఉన్నతి మహిళా శక్తి ఆటో డ్రైవర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు : బడి ఈడు పిల్లలను బడి లోనే చేర్పించాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సలీం భాషా అన్నారు. గురువారం నందికొట్కూరులోని బైరెడ్డినగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట విద్యార్థులు గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోకు సంబంధించి బైరెడ్డి నగర్ కాలనీలోని వీధుల గుండా బడిఈడు పిల్లలుబడిలోనే ఉండాలనీ పిల్లలు బడికి పెద్దలు పనికి పనికిఎందుకు తొందర చదువుకో ముందర 'ప్రభుత్వ బడి చదువుల గుడి' వంటి నినాదాలతో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీం భాష మాట్లాడుతూ ఐదేళ్ల పైబడిన 18 ఏళ్లలోపు బడి ఈడు

పిల్లలు ఖచ్చితముగా పాఠశాలలో విద్యను అభ్యసించాలన్నారు. జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి స్పెషల్ డ్రైవ్ లను చేపట్టామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా బడి మానుకున్న ఎంతో మందిపిల్లలు తిరిగి బడిబాట పట్ట డం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మద్దిలేటి ఆచారి, పాఠశాల ఉపాధ్యాయులు శారదమ్మ, అరుణ విజయభారతి, లలిత మ్మ, సరోజినీ దేవి, శంషాద్ బేగం, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జున రెడ్డి, నాగశేషులు, రామిరెడ్డి, యోగ ఇన్స్ట్రక్టర్ సుంకన్న, సిబ్బంది మురళీకృష్ణ, పాములేటమ్మలు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -ఆదోని రూరల్: వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8 నుంచి 11 వరకు వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రను కొనసాగిస్తున్నట్లు అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కమతం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న తెలియజేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడును కలిసి కరపత్రాన్ని అందజేశారు. వికలాంగుల పెన్షన్ రూ,,6000 కు పెంచాలని,బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగుల హక్కులను చట్టాలను రాయితీ రిజర్వేషన్లు సాధన కోసం ఆదోని పట్టణం నుంచి దాదాపు

100 కిలోమీటర్లు కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం వరకు చేపట్టే వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రలో వికలాంగులు సానుభూతిపరులు ప్రతిపక్ష పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుధాకర్, బ్యాంకు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుపై రైతుల ఆసక్తి కనపరచాలి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : చిన్న సన్నకారు రైతులు పండ్ల తోటల సాగుపై ఆసక్తి చూపాలని ఎన్ఆర్ఈజీఎస్ అంబుడ్స్మెన్ సురేంద్ర కుమార్ అన్నారు. గురువారం

మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో హార్టికల్చర్ లబ్ధిదారుని రాముడు సాగుచేసిన నిమ్మ తోటను ఏపీవో గంగన్న తో కలిసి సందర్శించారు. పండ్ల తోటలోని పనులు వివరాలు పెట్టుబడి ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీతో చిన్న సన్నకార రైతులు పండ్ల తోటలను సాగు చేసి లబ్ధి పొందాలన్నారు.అనంతరం మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో ఈ సిటీలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి ఉపాధి కావాలన్నా అందరికీ జాబ్ కార్డులు ఇచ్చి ఉపాధి కల్పించాలనిసూచించారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర -వెల్దుర్తి : ఎంఆర్సీలో మండలంలోని 8మంది విద్యార్థులకు గురువారం ఎంఈఓ-2 రమేశ్ చేతుల మీదుగా రూ.1.20,000ల విలువగల ట్యాబ్లు పంపిణీ జరిగింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న భవిత కేంద్రంలో ముగ్గురు, రామళ్లకోట, వెల్దుర్తి హరిజనవాడ మెయిన్ స్కూల్, వెల్దుర్తి బాయ్స్ హైస్కూల్లో ఒక్కొక్కరు, పుల్లగుమ్మి హైస్కూల్లో ఇద్దరు విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓమాట్లాడుతూ సదరన్ క్యాంప్ సర్టిఫికెట్ పొందిన వినికిడి, దృష్టి లోపం విద్యార్థులకు ట్యాబ్లు ప్రస్తుతం 8 మంజూరయ్యాయని, గతంలో 7 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం

అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని విద్యార్థులను బాగా చదివించాలని తల్లితండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్టీ ఉపాధ్యాయులు అరుణ, స్వరూపారాణి, బాలుర హైస్కూల్ ఐఈడీఎస్ఎస్ ఉపాధ్యాయుడు నరసింహులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

విశాలాంధ్ర - చిప్పగిరి: అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం తిమ్మాపురం గ్రామంలో ఉన్న పద్మావతి మెడికల్ కళాశాల లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఆహారము అందించాలని కళాశాల చైర్మన్ గోపాల్‌కు వినత పత్రం అందజేసినట్లు రాయలసీమ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ నాయకత్వంలో రాయలసీమ అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అధ్యక్షతనలు అనంతపుర్లం పార్లమెంట్ అధ్యక్షులు దురదకుంట తిమ్మరాజు మాదిగ పద్మావతి మెడికల్ కళాశాల చైర్మన్ గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పద్మావతి మెడికల్ కాలేజ్ నందు ఎస్సీ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు మంచి నీటిని అందించాలని చైర్మన్ గోపాల్ కు వినత పత్రం ద్వారా తెలియజేశారు. ఇందుకు స్పందించిన చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ హాస్టల్లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థినిలు మా బిడ్డలతో సమానమని వారికి ఎలాంటి లోటు లేకుండా నాణ్యమైన ఆహారంతో పాటు మంచినీటిని అందిస్తామన్నారు.

వైసీసీ ప్రభుత్వమే పేదలకు శాపమే

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పేద మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారిందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి ఆది గుడిసె కృష్ణమ్మ వ్యాఖ్యానించారు. గురువారం పట్టణంలోని బండి మెట్ట కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఆమె గడపగడప తిరుగుతూ ప్రజలతో మమేకమై ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వం గోరంగా విఫలమైందన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తూ కులం చూడం,మతం చూడం,పార్టీ చూడడం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలో గద్దెకెక్కిన తర్వాత కేవలం తన వైసిపి పార్టీకి చెందిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎంకు దక్కిందన్నారు. నియోజకవర్గంలో చాలామంది ప్రజలు నిజమైన అర్హత కలిగిన పేదవాళ్లు బాధతో కాలం వెలదీస్తున్నారని వాపోయారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చినటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు చంద్రన్న సంక్రాంతి కానుక చంద్రన్న బీమా పథకం రంజాన్ తోఫా దుల్హన్ పథకం వంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి కల్పించడం జరిగిందని గుర్తు చేస్తూ,పేదవాళ్లకు పుట్టడన్నం పెట్టే అన్న క్యాంటీన్ మూసివేసి పేద ప్రజల కడుపు కొట్టారని విమర్శించారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. అధికారంలోకొచ్చిన తక్షణమే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ,, 15వేలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు చెప్పే సమస్యలను ఓపికతో సహనంతో ఇంటూ ప్రతి మహిళకు ధైర్యాన్ని చెప్తూ సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను ప్రజలకు సానుకూలంగా వివరించారు.కార్యక్రమంలో రాష్ట్ర డిజిటల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,మాజీ ఎంపీపీ మురళి,సాదిక్ వలి, రాఘవరెడ్డి,వీరేష్,శీను, నరసప్ప,బాబురావు,లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ మేఘనపై దాడి చేసిన వారిపై హత్యాకేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : దళిత మహిళ మేఘన పై కుల దురహంకారంతో హత్యాయత్నం చేసిన భర్త, అత్త,మామలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని దళిత హక్కుల పోరాట సమితి.ఏపీ మహిళా సమాఖ్య, యువజన సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి డి.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.శ్రావణి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏ.ఐ.వై.ఎఫ్ నగర కార్యదర్శి బీసన్న లు మాట్లాడుతూ 3 నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకుని పెద్దల పంచాయతీతో వేరుపడిన జంట. తిరిగి నమ్మించి 10 రోజుల క్రితం ఇంటికి తీసుకెళ్లి దళిత యువతి మేఘనపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. బీఎస్సీ నర్సింగ్ విధులు నిర్వహిస్తున్న దళితురాలైన మేఘనను,వడ్డే కులానికి చెందిన హరికృష్ణ వంచించి పెళ్లి చేసుకున్నాడన్నారు. 3 మాసాల క్రితం పెద్దల సమక్షంలో మాట్లాడాక

అబ్బాయిని వదిలి మేఘన తల్లిదండ్రుల దగ్గరికి వచ్చిందన్నారు. నన్నే కాదని పోతావా అనే కసితో తిరిగి వెంటబడి గత 10 రోజుల క్రితం మేఘనను హరికృష్ణ తన ఇంటి దగ్గరకు తీసుకెళ్లి పతకం ప్రకారమే తల్లిదండ్రులతో కలిసి హత్య చేసేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. ప్రస్తుతం మేఘన చావు బ్రతుకుల మధ్యలో కొట్టుమిట్టాడుతూ, కోమాలోకి వెళ్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు హరికృష్ణను, వారి తల్లిదండ్రులను అరెస్టు చేశారు,తప్ప ఇంతవరకు రిమాండ్ కు పంపించలేదని తక్షణమే వారిని రిమాండ్ కు పంపించాలన్నారు. హత్యాయత్నం కేసుతోపాటు, ఎస్సీ.ఎస్టీ. అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయాలని వారు అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో అన్ని దళిత ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, డి.హెచ్.పి.ఎస్ నగర అధ్యక్ష ,కార్యదర్శులు కుమార్ రాజా,రామచంద్ర, జిల్లా నాయకులు సి.కుమార్,బాబయ్య, విజయ,సులోచన,నాగరాజు,మద్దిలేటి, వెంకటస్వామి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గూటికి చేరిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - కల్లూరు : పందిపాడు గ్రామానికి చెందిన టిడిపి ప్రజలు ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైకాపా గూటికి చేరారు. ఈ మేరకు శుక్రవారం కాటసాని స్వగృహంలో టీడీపీ కుటుంబాలు కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకరరెడ్డి, వైసీపీ ట్రేడ్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు భీమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్లలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు పట్టణంలోని జమ్మలమడుగు టర్నింగ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి సరైన స్థలమేనని వారు అన్నారు ఈ పరిశీలనలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎం సుధాకర్ పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కరీం బాషా రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి ఓబులేసు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు శ్రీనివాస్ నాయక్ సీనియర్ న్యాయవాది ఆంజనేయులు జనసేన నాయకులు గుర్రప్ప డీలర్ విశ్వనాథం ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్ శంకర్ రఘు బాబు హుస్సేన్ దిబ్బరాజు జయరాజు సత్యరాజు సంజీవ మరియు దస్తగిరి లు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెద్దకడబూరు: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 9న విజయవాడలో జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని గురు



వారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల నందు డీటీఎఫ్ ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు మాట్లాడుతూ చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు రఘు, హాసన్, కృష్ణవేణిలు పాల్గొన్నారు.

సీఎంగా జగనే కావాలి

విశాలాంధ్ర - కల్లూరు : పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

ఆదేశాల మేరకు, గురువారం 35వ వార్డు పరిధి లోని కల్లూరు ఎస్టేట్ నందుగల భగువాన్ నగర్ 91వ 35వ వార్డు కార్పొరేటర్ సపూరి మాధురి, సపూరి వీరయ్య ఆధ్వర్యంలో సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డ్ ను ప్రారంభించిన ముఖ్య అతిథిలు సాన శ్రీనివాసులు కల్లూరు మండలం జే సి ఎస్ ఇంచార్జీ "అక్కిమీ హనుమంత్ రెడ్డి ప్రారంభించి,సచివాలయంలో లబ్ధిదారులనుద్దేశించి ప్రసంగించారు.అనంతరం వార్డులో వైసీపీ జెండాను" ఆవిష్కరించారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ కీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమో గడప గడప కు వెళ్లి ప్రతి ఒక్కరి స్పష్టంగా అర్థం అయే రీతిలో వివరించడం జరిగింది.

కార్యక్రమంలో కృష్ణమూర్తి, వార్డు సినియర్ నాయకులు హనుమంతయ్య , నార్ల శివారెడ్డి, మంచాల సుధాకర్ రెడ్డి, చెన్నకేశవులు, ఆనంద్ పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వడ్డేపేటలో సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపండి

విశాలాంధ్ర- నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని 5వార్డులో వడ్డేపేట నందు నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపేయాలని గురువారం కాలనీవాసులు మరియు ప్రజా సంఘాలు ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు మజీద్ మియా, రైతు కూలి సంఘంజిల్లా నాయకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మున్సిపల్

కమిషనర్ పి.కిషోర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు జి.ఎం ఖలీల్ రహిమాన్ ఎస్.కె నాసిర్ వి. రామచంద్రుడు మాట్లాడుతూ ఐదో వార్డ్ వడ్డేపేటలో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామన్నారు. సెల్ టవర్ నిర్మించాలని భూమి పూజలు సిద్ధం చేస్తున్నారని, సెల్ టవర్ నిర్మాణం వల్ల కాలనీకి చెందిన పసిపిల్లలు, ప్రజలు, వృద్ధులు అనారోగ్యం పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ టవర్ నిర్మించాలనుకున్న స్థలంలో జేసీబీ లతో గుంతలు తీసేందుకు ప్రయత్నించగా కాలనీవాసులు జేసీబీలను అడ్డుకోవడంతో కాంట్రాక్టర్ వెనక్కు వెళ్లడం జరిగిందన్నారు.కాలనీవాసుల ఆరోగ్యం దృష్ట్యా సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకండని మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ కు కోరమన్నారు.

కురుక్షేత్ర మహాసం గ్రామ ధర్నాకు తరలిరండి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : ఈనెల 13 14న ఢిల్లీలో నిర్వహించే మాదిగల కురుక్షేత్ర మహాసంగ్రామ ధర్నాకు మాదిగలు తరలిరావాలని. గురువారం మండల కేంద్రంలో మహాసంగ్రామ ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణయ్య మాట్లాడుతూ ఉష మెహర కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాలలోని బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం వర్గీకరణ కల్పించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. మహాసంగ్రామ ధర్నాకు మాదిగలంతా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తిమ్మక్క, దేవి, బాల హుస్సేనమ్మ, కంబక్క రామాంజనేయులు,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు కాదు సకలాంగులే

విశాలాంధ్ర - పెద్దకడబూరు : దివ్యాంగులు వికలాంగులు కాదు సకలాంగులని మండల విద్యాధికారులు సువర్ణ సునియం, రామ్మూర్తిలు అన్నారు. గురువారం మండల కేంద్రమ్మైన పెద్దకడబూరులోని ప్రాథమిక పాఠశాల మెయిన్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు సువర్ణ సునియం, రామ్మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేదు దివ్యాంగులు అన్ని అవయవాలు సమానంగా ఉన్న వారితో పోటీ పడుతున్నారన్నారు. ప్రపంచ ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ శరీరం మొత్తం చచ్చుబడిపోయినా ఖగోళ శాస్త్రంలో ఎంతో ప్రావీణ్యం సంపాదించి ఎన్నో ప్రయోగాలు చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాడని, రాజకీయాల్లో బెస్ట్ పార్లమెంటేరియన్ అవార్డు పొందిన జైపాల్ రెడ్డి రాజకీయ నాయకులకు ఎంతో ఆదర్శం అని, వికలాంగులలో చూపులేని అంధుల కొరకు అక్షరాలను రూపొందించి అంధుల కొరకు ప్రత్యేక లిపిని కనుగొన్న లూయిస్ బ్రెయిలీ ప్రపంచంలో ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. భవిత సెంటర్లో విద్యను అభ్యసిస్తున్న శివలక్ష్మి అనే అమ్మాయి డిసెంబర్ 1న కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో రన్నింగ్ రేస్, షాట్‌పుట్, లాంగ్‌జంప్ లలో గెలుపొందిన శివలక్ష్మి కి మెమెంటో, మెడల్, సర్టిఫికెట్లను బహుకరించారు. వివిధ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకోరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్, నర్సింహులు, కేశవులు, మల్లికా బేగం, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ లక్ష్మన్న, సిఆర్పి లు లక్ష్మన్న, కృష్ణా చారి, సురేష్ రెడ్డి, రామకృష్ణమ్మ, కర్ణ, ఐఈ టీచర్లు గోపాల్, సుబ్బారాయుడు,బసలదొడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామన్న, హెచ్ మురవణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వర్సిటీ విద్యార్థులకు ఉడకని 'అన్న'మే పరమాన్నాం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: రాయలసీమ యూనివర్సిటీ హాస్టల్ భోజనంలో మెనూ పాటించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న జిల్లా కోశాధికారి జి.మునిస్వామిలు వర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కోరారు.వర్సిటీలో మహిళ, బాలుర హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, మెనూ ప్రకారంగా భోజనాలు అందించాలని కోరుతూ గురువారం ఏఐఎస్ఎఫ్ రాయలసీమ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్ ఫజుల్ రెహమాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని చెప్పారు. హాస్టల్లో రోజు ఉదయం ఒకటే రకమైన భోజనానికి సంబంధించినవే వడ్డిస్తున్నారని తెలిపారు. హాస్టల్లో మధ్యాహ్న పూట విద్యార్థులు 5 నిమిషాలు ఆలస్యమైన భోజనం అయిపోయిందని

ఉడకని అన్నం వడ్డించేందుకు సిద్ధం

చెబుతున్నారని,దీంతో చాలామంది విద్యార్థులు అర్థాకలితోటే క్లాసులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తిన్న తినకపోయినా నెలలో మెస్ బిల్లులు విద్యార్థుల నుంచి కట్టించుకుంటారే కానీ వారికి పౌష్టికాహారం అందించడంలో యూనివర్సిటీ అధికా రులు విఫలమయ్యారని తెలిపారు. హాస్టల్లో బాత్రూమ్స్, క్లీనింగ్ సక్రమంగా చేయడం లేదని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు న్యాయం చేసి యూనివర్సిటీలో ఉన్నటువంటి హాస్టల్లో విద్యార్థులందరికీ మెస్ ఛార్జీలు మెనూ ప్రకారం

ప్లేటులో వదిలేసిన అన్నం

అధికారికి వినతి అందిస్తున్న విద్యార్థి సంఘ నేతలు

మాత్రమే కట్టించుకొని పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ధనలక్ష్మి ,సహాయ కార్యదర్శి పవన్ కుమార్ లు పాల్గొన్నారు.